# కథావేదిక

**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం.**

పెళ్లైన ఆరు సంవత్సరాల తరువాత సుందరి తొలిసారి గర్భం ధరించడంతో వెంకట్రావు ఆనందానికి అవధులు లేకుండా పోయింది. ప్రతి మగవాడికీ తాను 'మగాణ్ణి' ని ఋజువు చేసుకునే అవకాశం ఇదే. సుందరి నోట ఆ వార్త వినగానే గాలిలో తేలిపోతున్నంత సంతోషం కలిగింది వెంకట్రావుకు.

అయితే ఇంతలోనే కొంచెం కంగారు కూడా కలిగింది. ఎందుకంటే తొలిసారి గర్భం అయిన స్త్రీ ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? ఈ విషయాలు చెప్పడానికి ఇరువు రికీ 'నా' అన్న వాళ్లు ఎక్కడో తొంభై ఆమడల దూరాన పల్లెటూళ్లలో వున్నారు. ఫోను చేసి తెలుసుకునే వీలు ఎంత మాత్రమూ లేదు.



## డాక్టర్ సలహాలు

ఇచ్ఛాపురపు

మురళీమోహనరావు

పెళ్లైన తరువాత సంవత్సరం పాటు గర్భిణీ స్త్రీలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే అంశం మీద అనేక హెల్త్ మాగజైన్లు చదివాడు. ఇపుడు వాటిల్లో ఒక్క పాయింటూ గుర్తుకు రావడం లేదు.

అందుచేత వారికి ఎదురింట్లో ఎనిమిది మంది పిల్లలను కన్న సంతాన లక్ష్మి దగ్గరకు పరుగెత్తుకెళ్లి సలహా అడిగాడు.

"గర్భం ధరించిన స్త్రీకి పూర్తి విశ్రాంతి అవసరం. ఆమె కంప్లీట్ బెట్ రెస్ట్ తీసుకోవాలి. అదే పనిగా కూర్చోకూడదు. వంగకూడదు. సడన్ గా లేవకూడదు. బరువులు మొయ్యకూడదు. స్టౌ దగ్గర నిలుచుని వంట చెయ్యకూడదు. సెగ తగిలితే పిండానికి ప్రమాదం. పరిగెత్తకూడదు. రోజూ గుడ్లు తినాలి. ఇటువంటి జాగ్రత్తలు పాటించనందువల్లనే మా వియ్యపురాలు ఏడో కూతురుకు సిజేరియన్ చేసి చచ్చిన బిడ్డను బయటకు తీశారు." లెక్చరిచ్చింది సంతానలక్ష్మి.

వెంకట్రావుకు మతి పోయింది. ఎంత గర్భం ధరిస్తే మాత్రం కూర్చోకుండా, నిలుచోకుండా, వంగకుండా ఎలా వుండాలో అర్థం కాలేదు. అందుకని వెనక వీధిలోకి పరుగెత్తి పదిమంది బిడ్డలకు తండ్రి అయిన వరాహావతారాన్ని సంప్రదించాడు.

"గర్భం ధరించిన స్త్రీ ఎంతోజాగ్రత్తగా

ఉండాలి. అసలు స్త్రీకి మాతృత్వం ఓ వరం. భగవత్ప్ర సాదితం. ఆమెకు వ్యాయామం ఎంతో అవసరం. అయితే మనకు అలాంటివి కుదరవు కాబట్టి ఇంట్లో పనీ పాటా స్వయంగా చేసుకోవాలి. కూర్చోవడం, లేవడం, వంగోవడం... ఇవే కదా వ్యాయామాలు చేసే వాళ్లు చేసేవి. కనుక ఇంట్లోనే కాస్త అటు ఇటు తిర గడం, నిలుచుని వంట చెయ్యడం లాంటి పనులు చేస్తుండాలి. కోడిగుడ్లు వేడి చేస్తాయి. కాబట్టి తినకూ డదు. ఎక్కువగా రెస్ట్ తీసుకుంటే కొవ్వు పెరిగి కాన్పు కష్టమైపోతుంది. ఇలాంటి కనీసపు జాగ్రత్తలు తీసుకో కనే మా బామ్మరిది పన్నెండో కూతురు బిడ్డతో పోయింది పాపం.!'' చెప్పాడు వరాహావతారం.

రెండు సలహాలు భిన్న ధృవాలుగా ఉండడంతో జుట్టు పీక్కున్నాడు వెంకట్రావు. ఎంతమందిని అడి గినా ఏ ఇద్దరి సలహా ఒక్కలా ఉండడం లేదు. ఇద్దరు డాక్టర్లకు చూపించగా ఇద్దరూ చెరో రకం జాగ్రత్తలు చెప్పారు.

ఎవరి సలహా పాటించాలో అర్థం కాక వెంకట్రావు దిగులుపడుతుండటంతో అది చూడలేని సుందరి''రేడియోలో ప్రతి వారం డాక్టర్ సలహాలు వస్తుంటాయి కదా! మీరు ఒక లెటర్ రాస్తే సమస్య తీరిపోతుంది కదా!'' సలహా ఇచ్చింది.

ఆ సలహా ప్రశస్తంగా ఉన్నదని భావించిన వెంక ట్రావు''నాభార్యకు రెండవ మాసం ఆరంభమైంది. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలోతెలియజెయ్యగ లరు.'' అని ఒక కార్డు ముక్క రాసి ఆకాశవాణికి పంపించాడు.ఆరోజు నుంచి ప్రతి వారం రేడియోలో డాక్టర్ సలహాలు కార్యక్రమం రాగానే రేడియో ముందు కూర్చోవడం, తమప్రశ్న రాకపోవడంతో నిరా శతో నిట్టూర్చడంతో సరిపోతున్నది.

ప్రస్తుతం సుందరికి తొమ్మిది నింటి పదవ మాసం ప్రవేశించింది. అయినా వారి ప్రశ్న రాలేదు. అయినా రేడియోలో తమ పేర్లైనా వినవచ్చుననే ఆశతోప్రతి వారం వింటూనే వున్నారు.

ఈ వారం కార్యక్రమం ఆరంభమైంది.

''నమస్కారం డాక్టరు గారూ'' అన్నాడు యాంకర్.

''నమస్కారం నమస్కారం'' అన్నాడు డాక్టర్.

''డాక్టరు గారూ... ప్రతి వారం లాగే ఈ వారం కూడా వేలాదిమంది లెటర్స్ రాశారు. అయితే మనకున్న సమయం చాలా కొద్ది. పదినిమిషాలు మాత్రమే. కనుక మనం కొన్నే చూడ గలం. ఏమం టారు?''

''మరి చేసేదే ముంది? ఇంకో విషయం తెలుసా మీకు?''

''ఏమిటండీ''

''ఈఉత్తరాల కట్టలను చూస్తుంటే మన దేశంలో ఎంతమంది ఎన్ని రకాల రోగాలతో కుళ్ళి పోతున్నారో కదా అని మనసు ఆనందంతో పొంగిపోతున్నది. అంతే కాదండోయ్ ...హి...హి...హి...''

''హి...హి...హి... ఏమిటండీ?''

''ఈకార్యక్రమం వలన పోస్టల్ డిపార్ట్‌మెంట్ వారి ఆదాయం తిరుపతి వెంకన్న ఆదాయంగా రోజురో జుకు పెరిగిపోతున్నందుకు ఆకాశవాణి వారు గర్విం చాలి కూడా. ఏమంటారు?''

''చాలా బాగా చెప్పారు. హి...హి...హి... అంతే కాదండోయ్...''

వెంకట్రావుకు మండిపోయింది.

''వీళ్లు మాటలతోనే సగం టైం అయిపోయింది. అసలు వీళ్లు ఇంట్లో కూర్చుని కుశల ప్రశ్నలు వేసు కుంటున్నారా లేక రేడియో స్టేషన్లో కూర్చున్నారా?'' అరిచాడు.

''ఆ...డాక్టరు గారూ... ఈ ఉత్తరం నల్గొండ నుంచి నరసయ్య గారు రాస్తున్నారు. వీరే మంటా రంటే ... వీరు గత అర్థై సంవత్సరాలుగా ఉబ్బ సంతో బాధపడుతున్నారట. నివారణోపాయం సూచిం చమంటున్నారు.''

డాక్టరు ఒక సారి పొడిగా దగ్గి గొంతు సవరించుకు న్నాడు.

''చూడండి నరసయ్య గారూ... గత అర్థై సంవ త్సరాలుగా ఉబ్బసం అంటున్నారు. మరి నివారణో పాయం ఇప్పుడెందుకో అర్థం కావడం లేదు. అడిగే వాడికి చెప్పేవాడు లోకువ అంటే ఇదే కాబోలు. ఉబ్బ సానికి మందు చెప్పేముందు మీ వంశ చరిత్రనొకసారి పరిశీలించాలి. ఇది మీ తాత ముత్తాతలనుంచి మీకు సంక్రమించిందా లేక మీ తోనే మొదలైందా అనే విష యాలు తెలియకుండా మందు చెప్పడం కుదరదు. కనుక మీరు సమీపంలోని డాక్టరు గారిని సంప్రదిం చండి. తరువాత...?

''ఈ ప్రశ్నండీ ... ఇది... ఇది.... పేరు సరిగ్గా కని పించడం లేదు ఇది ... క...మ...ల... కమల అను కుంటానండీ ... ఈమె చాలా లావుగా వుంటారట... చీపురు పుల్లగా అవాలని కోరికట... రెండు చీరెలను కలిపి కుడితేనే కాని వీరికి సరిపోదట... ఏవైనా మందులు సూచించమంటున్నారు.''

డాక్టరు పకపక నవ్వాడు.

''చాలా బాగుందండీ... మీ ఫోటో కూడా పంపితే బాగుండేది. చీపురు పుల్లలా మరీ చీపురు కూడా మొయ్యలేనంత సన్నగా తయారుకావాలన్న మీ కోరిక మంచిదే కానీ కలమ గారూ...సారీ...కమల గారూ... మీరు లావన్నారే కానీ ఎంత లావో రాయలేదు. సపోజ్ ... మిమ్మల్నెవ్వరైనా కౌగలించుకుంటే , వారి రెండు చేతులు మీ వీపు వెనుక అందుతాయా? ఈ వివరాలు రాయలేదు. మీ వయసెంతో రాయలేదు. ఏమీ తెలి



## నమ్మకం

''నువ్వీసారైనా ఫస్ట్‌క్లాస్ ప్యాసైతే నీకు మారుతీకారు కొనిస్తాన్రా'' కొడుకుతో అన్నాడు రాంగోపాల్.

''అదేంటీ అంత పెద్ద ప్రామిస్ చేశావ్? మారుతీ కారు కొనేంత డబ్బు నీదగ్గరెక్కడిది?'' పక్కనే ఉన్న స్నేహితుడు శంకర్రావు ఆశ్చర్యంగా అన్నాడు.

కొడుక్కేదో పనిచెప్పి అవతలకి పంపించి-

''ఆ వెధవ ప్యాసై చచ్చినప్పటి మాటకదా?'' అంటూ తేలిగ్గా నవ్వేశాడు రాంగోపాల్.

## నీకోసం

''నిన్న నీకోసం ఇక్కడెంతసేపు ఎదురుచూశానో తెల్సా? నాకోసం ప్రాణమైనా ఇస్తానన్నవాడివి చెప్పిన టైంకి ఎందుకు రాలేదు?'' ప్రియుడితో కోపంగా అంది ప్రేయసి.


''మా అమ్మ వేడివేడి పెసరట్లు చేసేసరికి తింటూ ఉండిపోయా రాధా! అయామ్ వెరీ వెరీ సారీ!'' బాధగా చెప్పాడు ప్రియుడు.

## షరతులు

''గోడలకి మేకులు కొట్టకూడదు. రాత్రి తొమ్మి దింటి తర్వాత లైట్లు వెయ్యకూడదు. ఇంట్లోవాళ్ళు గట్టిగా అరవకూడదు. సిగరెట్టు పీకలు ఎక్కడపడితే అక్కడ పారెయ్యకూడదు. చుట్టాలు ఎక్కువగా వస్తే ఊరుకోం. కుక్క-పిల్లి లాంటి జంతువుల్ని పెంచకూడదు...'' టు లెట్ బోర్డ్ చూసివచ్చిన తిమ్మారావ్‌తో షరతుల లిస్టు చెప్పుకుపోసాగేడు హౌసోనర్.

''ముందీ సంగతి చెప్పండి. మీ ఇంట్లో మేం 'నివ సించవచ్చా పోనీ?!'' ఒళ్ళు మండి అడిగాడు తిమ్మారావ్.

**- నభోమణి** (హైదరాబాద్)



యకుండా మందు ఎలా చెప్పను? కనుక మీరు సమీపంలోని డాక్టరు ను సంప్రదించండి. నెక్స్ట్''

''డాక్టరు గారూ ... వీరు ఒంగోలు నుంచి కుచేలరావు గారట. వీరంటారూ... వీరికి పెళ్లై నలభై ఏళ్ల యిందంట. ఇంత వరకూ సంతానం లేదట. మా నాన్నగారికి ఇరవై ఏడుమంది సంతానం. మరి నాకెందుకు పుట్టలేదు? కారణం ఏమిటి? అసలు నాకు సంతానయోగం ఉన్నదా? అని అడుగుతున్నారు.''

''చూడండి కుచేలరావుగారూ ... మీ పేరు మీ నాన్నగారికి ఉండవల్సింది. విధి వైపరీత్యం అంటే ఇదే కాబోలు! పిల్లలు పుట్టక పోవడానికి లక్షా తొంభై కారణాలుంటాయి, అవన్నీ మీకు ఎక్కడ చెప్పను? సంతానయోగం వున్నదో లేదో చెప్పడానికి నేను జ్యోతిష్కుడిని కాను కదా? కనుక మీరు సమీపంలోని డాక్టరును , జ్యోతిష్కుడిని కాని సంప్రదించండి.''

''మన ప్రశ్న రాదేంటి? '' విసుగ్గా అన్నాడు వెంకట్రావు.

''మన కార్డు అందిందో లేదో'' అన్నది సుందరి.

''వీరండీ ...వీరు... వీరు... అనకాపల్లి నుంచి శ్రీమతి ఆరోగ్యమ్మగారు రాస్తున్నారు, వీరికి షుగర్, బి.పి... తలనొప్పి గుండెల్లో మంట, వీపు మీద దురద, కుడికన్ను కనిపిందట. ఎడమచెవి వినిపించదట. పులుసు, పులిహోర తింటే దగ్గు, ఆయాసం వస్తాయట. కారం తింటే కడుపులో మంట. ఉప్పు పదార్థాలు తింటే ఉష్ణం ఎక్కువౌతుందట. మీ అమూల్యమైన సలహా అడుగుతున్నారు''

''అంతేనా... ఇంకా ఏమైనా వున్నాయా''

''ఇంకా ఏవేవో చిన్నచిన్న ప్రోబ్లెమ్స్ ఉన్నాయట కానీ వీరు వివరంగా రాయలేదు.''

''సంతోషం ...చూడండి ఆరోగ్యమ్మగారూ ... ఇందులో మీరు వయస్సు రాయలేదు. అందువలన మందులు చెప్పలేను. మీరు సమీపంలోని డాక్టరును సంప్రదిస్తే బాగుంటుంది... తరువాత...?

''వీరు బాపట్ల నుంచి అసూయ ఆరు... కాదు కాదు...క్షమించాలి... అయసూన...కాదు...క్షమించాలి... అనసూయ గారు... వీరు స్పష్టంగా రాయలేదు. బహుశ అనసూయ గారని ఊహించాను, తప్పైతే క్షమించాలి. వీరంటారూ...వీరి శరీరంలో కొవ్వు బాగా పెరిగిందట. కారణాలేమిటి? తగ్గే మార్గాలున్నాయా? అని అడుగుతున్నారు.''

''చూడండి అసూయమ్మగారూ...క్షమించాలి, అనసూయమ్మగారూ... శరీరంలో కొవ్వు పెరగడానికి కారణాలేవైనప్పటికీ మీకు ఆల్రెడీ కొవ్వు పట్టింది కాబట్టి ఇక కారణాలతో మీకు పనిలేదనుకుంటాను. తగ్గే మార్గం చెప్పడానికి మీ వయస్సెంతో రాయలేదు. మీకు అర్వై అనుకుంటే ఒక విధంగానూ, ఏభై అనుకుంటే ఒక విధంగానూ, ముప్పై అనుకుంటే మరో విధంగానూ , పదిహేను అనుకుంటే ఒక విధంగానూ , ఐదు సంవత్సరాలైతే మరో పద్ధతి లోనూ ట్రీట్‌మెంట్ ఇవ్వవలసి వుంటుంది. అందువలన మీకు తగిన మందు సూచించలేక పోతున్నాను. కనుక మీరు మీకు సమీపంలోని డాక్టరును సంప్రదించండి.''

వెంకట్రావుకు సహనం నశించింది.

''ప్రతి దానికీ సమీపంలోని డాక్టరును సంప్రదించమంటాడు. మరి ఈయన చెప్పేదేమిటి?'' అన్నాడు.

''మందులు చెప్పలేక పోవడానికి కారణాలు కూడాచెబుతున్నాడు కదా ఆయన'' అన్నది సుందరి.

వెంకట్రావు తలబాదుకున్నాడు.

''బాగుంది ఈయన వరస. వయసు రాస్తే కారణాలు రాయలేదంటాడు. కారణాలు రాస్తే వయసు రాయలేదంటాడు. అసలీయన డాక్టరేనా లేక కనపడదు కదా అని ఎవరో ఒకరిని కూర్చోబెట్టి ప్రోగ్రాం లాగిస్తున్నారా?'' అనుమానంగా అన్నాడు.

''మరే! ప్రతి ప్రశ్నలోనూ ఏదో ఒక లోపం పట్టి సమాధానం దాటవేస్తున్నాడు. తొమ్మిది నెలల క్రితం మనం రాసిన లెటర్ కే దిక్కు లేదు. మళ్లీ మరో లెటర్ రాయాలట! హుం ...'' అన్నది సుందరి.

చివరి ప్రశ్నండీ... హైదరాబాద్ నుంచి వెంట్రుక రావుగారు... క్షమించాలి. వెంకట్రావు గారు... వీరి శ్రీమతి గారికి రెండవమాసం... ''

''మన్దొచ్చింది'' ఆనందంతో కేకలు పెట్టారు ఇద్దరూ.

''ఆలిండియాలో కాకపోయినా కనీసం హైదరాబాద్‌లో వారైనా మనపేరు వింటారు'' మురిసిపోతూ అన్నది సుందరి.

''చూడండి వెంకట్రావు గారూ... మీ భార్యకు రెండవ మాసం అన్నారు. అభినందనలు. తొలిసారి గర్భం ధరించిన స్త్రీకి అనేక పరీక్షలు చేయించాలి. పైగా ఆమె వయస్సు రాయలేదు. కనుక మీరు సమీపంలోని లేడీ డాక్టరును సంప్రదించండి''

వెంకట్రావు ముఖం జేవురించింది. సుందరి ముఖం కందగడ్డయింది.

''చాలా థ్యాంక్స్ డాక్టరు గారూ... మా శ్రోతల ప్రశ్నలకు చక్కటి సమాధానాలిచ్చి...!'' వందన సమర్పణ చేస్తున్నాడు యాంకరుడు.

ఇంతలో సుందరి నడుం పట్టుకుని కెవ్వున అరిచింది ''నొప్పి... నొప్పి'' మెలికలు తిరగసాగింది.

''ఇప్పుడే వస్తా నుండు అంటూ ఆటో తేవడానికి గబగబ చెప్పులేసుకు న్నాడు వెంకట్రావు.

(గురుతుల్యులు సహృదయశీలి 'హాస్యబ్రహ్మ' శ్రీ జంధ్యాల గారికి ఈ కథ అంకితం)

★

## రిక్షాపోటీ!

పోటీల్లో ఎన్నెన్నో పోటీలు ఉండడం మనం చూశాం. అయితే మనం రిక్షా పోటీలను చూళ్లేదుగదూ! వారణాశిలో చాంద్‌మొహమద్ అనే రిక్షావాలా ఉన్నాడు. అచ్చటి లోకల్ క్లబ్‌వారు ఈమధ్య ఏర్పాటుచేసిన రిక్షాలపోటీలో చాంద్‌కు ప్రథమ బహుమతి లభించింది. బహుమతిగా, నిర్వాహకులు ఓ కొత్త రిక్షాను అతనికి అందజేశారు.

## చిత్రమైన గుడి!

కాంగ్రాలోయలో జ్వాలాముఖి అనే గుడి ఉంది. చిత్రం ఏమంటే, ఆ దేవాలయంలో దేవుని విగ్రహం లేదు. గుడి మధ్యభాగంలో ఒక పెద్దరాయి మాత్రమే ఉంటుంది. అది అనేక పగుళ్లతో నిండి ఉంది. ఆ పగుళ్ల నుంచి గ్యాస్ వెలువడుతూ ఉంటుంది. ఓ పూజారి అగ్గిపుల్లతో ఆ గ్యాస్‌ను వెలిగించాడు. వెంటనే పెద్దమంటలు వచ్చాయి. ఏప్రిల్, అక్టోబర్ నెలల్లో ఆ దేవాలయంలో పూజలు జరుగుతాయి పాలతో.

## అతి పెద్ద డిక్షనరీ!

మనం పెద్ద పెద్ద డిక్షనరీలను చాలా చూశాం. అయితే మహాపెద్ద డిక్షనరీని చూళ్లేదుగదూ! ఆ డిక్షనరీ తొలికాపీలను ఓ పెద్ద సభలో నెదర్లాండ్‌లో రాణీబీట్రిక్స్‌కు, బెల్జియం రాజైన ఆల్బర్ట్‌కు ఈమధ్య అందజెయ్యబడింది. ఫ్లెమిష్, డచ్ సంపాదకులు వారి బృందం 147 సం.రాలపాటు విశేష కృషి చేసి, డచ్ భాషలో ఆ మహాడిక్షనరీని విడుదల చేశారు. 40 వాల్యూమ్‌ల ఆ గ్రంథంలో 45 పేజీలు, 4 లక్షల వాక్యాలు, లక్షా 5 వేల మిలియన్ల కొటేషన్లు ఉన్నాయి.

- కొడెమెల

